# పసరు మొగ్గలు

సాయం సంధ్యా సమయం. డాక్టర్ సంధ్యా రాణి లాన్‌లో వాలు కుర్చీలో విశ్రాంతిగా మేనువాల్చి అలసటగా కళ్ళు మూసుకుంది.

ప్రాక్టీసు పెట్టిన క్రొత్తలో ఎస్.డి. టెస్టు చేసి పుట్టబోయే పాప ఎవరో ముందుగా చెప్పటం ఎంతో థ్రిల్లింగ్‌గా వుండేది తనకు.

పైగా అతి తక్కువ కాలంలోనే మంచి పేరు రావటం ఎంతో గొప్పగా అన్పించేది.

కానీ రోజు రోజుకీ ఎస్.డి. టెస్టు చేయించుకుని ఆడపిల్ల అయితే అబార్షన్ చేయించుకునే వాళ్ళ సంఖ్య వందలూ వేలుగా పెరిగిపోతూండడంతో తనకు తెలీకుండానే తను చేస్తున్న పనిపై తనలో అసంతృప్తి చోటు చేసుకోసాగింది.

తమా, భర్త రఘురావ్‌ు ఇద్దరూ డాక్టర్లే! కానీ ప్రాణాపాయంలో వున్న ఒక పసివాడు తన ట్రీట్‌మెంట్‌తో కోలుకున్నప్పుడు పిల్లల డాక్టరుగా రఘురావ్‌ు కళ్ళలో కన్పించే తృప్తీ, రఘురావ్‌ు పట్ల ఆ తల్లి దండ్రుల కళ్ళలో కన్పించే కృతజ్ఞతా ... "పుట్టబోయే పసికందు ఆడపిల్ల" అని చెప్పగానే అబార్షన్ చేయండి డాక్టర్ అంటూ ప్రాధేయపడే వారి కళ్ళలో తానెలా చూడగలదు?

"మమ్మీ! రేపు జండాలో కట్టి ఎగరేయడానికి ఎన్ని పూలు కోసుకొచ్చామో చూడు మమ్మీ" అంటున్న పిల్లల పిలుపుతో ఉలికిపాటుగా కళ్ళు తెరిచి ఎదురుగా వున్న పూలవైపు చూసింది సంధ్యా రాణి.

పూల సజ్జలో అందంగా విరబూసిన పూలూ, విప్పారే మొగ్గలూ, విడీ విడని లేత మొగ్గలూ, వాటితో పాటు మరెన్నో పసరు మొగ్గలు.

"అయ్యో!" ఎన్ని పసరు మొగ్గలు తుంచేశారో చూడండి" అంటూ అప్పుడే అక్కడకు వచ్చిన రఘురావ్‌ు వైపు చూసింది సంధ్యారాణి.

ఎస్‌ు.డి. లైసెన్సుతో రోజూ నువ్వు త్రుంచే పసిడి మొగ్గల ముందు ఈ పసివాళ్ళు తెలియక తుంపిన ఈ పసరు మొగ్గల విలువెంత రాణీ" అంటూ ఆమె వైపు జాలిగా చూశాడు రఘురావ్‌ు.

ఆ కళ్ళల్లో "నువ్వు ఈ పద్ధతి మార్చుకోలేవా రాణీ!" అనే ఆర్తితో కూడిన అభ్యర్థన.

"అవును! తను రోజూ తన డాక్టరు హోదాతో త్రుంచి వేస్తున్న పసిడి మొగ్గలన్నీ ఒకనాడు అందంగా విరిసి పరిమళించబోయే పూబాలలే కదా!"

ఈ క్షణం నుండీ ఈ జీవన ఉద్యానవనంలో పూవులు వికసించి పరిమళించటానికే తను సహకరిస్తుంది. కానీ యింకెన్నడూ పసరు మొగ్గలను త్రుంచదు గాక త్రుంచదు.

ఈ దృఢ విశ్వయంతో మనసు దూది పింజలా తేలిపోగా, హాయిగా పిల్లల నవ్వులతో శృతి కలిపింది డాక్టరు సంధ్యారాణి.

-తపతి



## 1988 వినాయక చవితి

ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక యెప్పటి వలెనే ఈ ఏడాది కూడా వినాయక చవితి సందర్భంగా నిర్వహించిన కాలమ్‌ు దాటని కథల పోటీలో రచయితలు, రచయిత్రులు సమధికోత్సాహంతో పాల్గొని, విజయవంతం చేశారు. 13632 కథలు వచ్చాయి.

పోటీలో బహుమతులు పొందినవారికి జేజేలు!

వైవిధ్యం గల రచనలను పంపిన అందరికీ అభినందనలు.

116 రూపాయిలు గెలుచుకున్న మూడు ఉత్తమ కథలు

* 1. అగ్ని -కె. రామం, హైదరాబాద్
* 2. మట్టి గాజులు -చిలుకూరి దేవపుత్ర, అనంతపురం
* 3. పసరుమొగ్గలు -తపతి, భువనేశ్వర్

సాధారణ ప్రచురణకి ఎన్నికైన కథలు

* 1. ఉత్తమ నటి -కంచుమర్తి వెంకటేశ్వర రావు (క్షములాపురం)
* 2. మొదటి రాత్రి -యర్నాగు శ్రీనివాస్ (నంద్యాల)



# అగ్ని

శంకర్రావుకి యిద్దరు పిల్లలు. ఒక ఆడపిల్ల, ఒక మగ పిల్లాడు. భార్య అన్నపూర్ణకి ఊరి మొత్తంలో మంచి పేరు. ఒక విధంగా దేవతని పేరుంది. ఊరంతా అన్నపూర్ణంటే పంచప్రాణాలు యిస్తారు. అటువంటి అన్నపూర్ణమ్మ హఠాత్తుగా చిన్న సాయంత్రం చనిపోయింది.

శంకర్రావ్ దుఖ్ఖానికి అంతులేదు. పిల్లలైతే సరే సరి. వారి దుఃఖానికి అంతం లేదు. కర్మకాండల విషయంలో జరగవలసినవి జరుగుతున్నాయి. మొహం మీద బొట్టు పెట్టారు. చేతులనిండా గాజులు వేశారు. పూలు జల్లారు.

శ్మశానంలో హడావుడి చాలా వుంది. కట్టెలు పెద్దగా పేర్చారు. అన్నపూర్ణ శరీరాన్ని మేళ తాళాలతో శ్మశానానికి తెచ్చారు.

శంకరం కట్టెల మీద నిలబడ్డాడు. అతన్ని ఏదో ఒక శక్తి ఆవహించింది.

గంభీరంగా అరిచాడు.

"రాను. నేను రాను. కాల ప్రవాహంలో ఎంతో మార్పు వచ్చిందనేగా మీరు చెప్తున్నారు. ఒకనాడు కన్యాశుల్కం వుంది. అది పోయింది. ఇపుడు వరకట్నం ప్రబలి పోయింది. దానివలన ఎంతమంది స్త్రీలు శవాలుగా మారిపోతున్నారో. భర్త వల్లే ఎందరో బాధలు పడడం చూశాను. భార్యా భర్తలు యిద్దరు రవి చంద్రుల వంటి వారేగా..."

ఎవరో అరిచారు.

"ఒరే-వాడికి మతి చలించింది."

"బయటికి లాగండిరా"

"వాడ్ని తన్నండి. ముందు దానికి నిప్పు అంటించండి."

భర్త పోతే భార్య సహగమనం చేయవచ్చుకాని, భార్య పోతే భర్తని సహగమనం చేయనివ్వరా!" ఆవేశంతో శంకరం అన్నాడు.

"తన్నండిరా వీడ్ని పట్టుకుని."







# కాలమ్స్ కథల పోటీ ఫలితాలు

* 3. లేడీ సైకిల్ -ఆర్. పద్మజ (కుప్పం)
* 4. అమ్మ కావాలి -కె.వి. గజపతిరావు (తెట్టంగి)
* 5. బేతాళ ప్రశ్న -గిడుగు రాజేశ్వరరావు (హైదరాబాద్)
* 6. రాజనం -డి. శివరామ్‌శాస్త్రి (రూర్కెలా)
* 7. సంచులు -శింగిసెట్టి సంజీవరావు (బలిమెల)
* 8. పిచ్చితల్లి -తమ్మినేనియదుకులభూషణ్ (అనంతపూర్)
* 9. ఈ దేశం ఎటు పోతోంది -అనూరాధ స్వరాజు (మద్రాసు)
* 10. గోడ మీద బొమ్మ -శ్రీకంఠస్ఫూర్తి (పిఠాపురం)

ఉత్తమ కథల ప్రచురణ ఈ సంచికలో ప్రారంభం అయింది. మిగిలిన కథలని వరుసగా క్రమంగా ప్రచురిస్తాము.

ఈ 13 కథలు కాక మరికొన్ని కథలు ఎన్నికచేశాము.

ఆ వివరాలను ఆయా రచయిత(త్రు)లకు నేరుగా కార్డు ద్వారా తెలియపరుస్తాము.

అందరికీ చవితీ శుభాకాంక్షలు!

—ఎడిటర్

'పతి' ఆచారాన్ని సవాలు చేసిన ఉత్తమ పతి కథ ఇది

శంకరం అరిచాడు.

"ఆగండి. మీరు నా దగ్గరికి వచ్చారా! ఇదిగో ఈ బాకుతో నా కంఠం కోసుకుంటాను. సహగమనం విషయంలో భార్యకి ఎంత హక్కు వుందో, భర్తకీ అంతే హక్కు వుండాలి. ఇదే నే కోరేది.

ఈ విషయంలో సమానత్వం యిద్దరికీ యివ్వండి.





సూర్య కిరణాలు అన్ని వైపులకి ప్రసరిస్తున్నట్టుగానే శ్మశానంలో కూడా పడుతున్నాయి. అన్నపూర్ణ శవాన్ని కట్టెల మీద పడుకో బెట్టారు. చుట్టూ కిరసనాయిలు పోసి నిప్పు అంటించడానికి సిద్ధం అయ్యేసరికి హఠాత్తుగా శంకర్రావ్ కేక వేశాడు.

చుట్టు వున్న జనం అదిరిపోయి శంకర్రావుకి పిచ్చి పట్టిందేమో అనుకున్నారు.

హఠాత్తుగా శంకర్రావు భార్య శవం ప్రక్కనే ఎగిరిపడ్డాడు. కట్టెలు అటు యిటు కదిలాయి.

జనంలో అరుపులు, కేకలు.

"రా...రా..."

"బయటకి రా"

"నీకేమైనా పిచ్చి పట్టిందా?"

"ఒరే శంకరం...ఛస్తావురా! బయటకి రా!"

లేదా యిప్పించండి. ఇదే నా కోరిక. ఇదే నా సత్యాగ్రహం.

జనం అదిరిపోయారు.

"ఇదేం ప్రశ్న! ఇదేం కోరిక?"

ఆకాశంలో సూర్యుడు నిర్లిప్తంగా తనపని తాను చేసుకుంటూ పోతూనే వున్నాడు.

** ** **

రాత్రి రాసిన కథ మంచం క్రింద పెట్టాడు. రవి కిరణం! కానీ అతను కాల్చిన సిగరెట్టు అగ్ని ఆ కాగితాలమీద పడిందని మంచం మీద గుర్రు పెట్టి నిద్రపోతున్న రవికిరణ్‌కు తెలియదు.

కాగితం మీద అగ్ని పడితే ఏం అవుతుంది? భగ భగ భగ!

వెధవని అంతా అగ్ని దహించి వేస్తుంది! ఏది వెధు? ఏమో!?

— కె. రామం

# మట్టిగాజులు

రోజు అన్ని భాషల పత్రికల్లోనూ తాటి కాయలంతేసి అక్షరాలతో వచ్చిన "పట్టుకుంటే బంగారం" అన్నే వార్త ప్రపంచ ప్రజలందర్నీ విశేషంగా ఆకర్షించింది. అదేమిటంటే!

హిమాలయాల్లో గత ఏభై ఏళ్ళుగా తపస్సు చేసిన శ్రీశ్రీశ్రీ బ్రహ్మానందస్వాములవారికి భగవంతుడు క్రితం రోజు రాత్రి సాక్షాత్కరించి ఈ రోజు అంటే 8-8-2088 తేదీన భారత కాలమానం ప్రకారం సరిగ్గా 12 గంటల నుండి 12-10 ని.ల వరకు అంటే సరిగ్గా 10 నిమిషాల పాటు ఎవరు ఏ వస్తువుని తాకినా బంగారం అయిపోతుందని సెలవిచ్చారనీ... అంతేకాకుండా ఇలా పట్టుకుంటే బంగారం అయ్యే విషయంలో గతంలో వచ్చిన "మైదాస్" ఆంగ్ల కథని దృష్టిలో వుంచుకుని కేవలం పదార్థాలని మాత్రమే తాకితే బంగారం అయ్యేటట్టు తనే సవరణ కోరినట్టు శ్రీ బ్రహ్మానందస్వాముల వారు సెలవిచ్చారు. అయితే 'ఇది' పురుషులకే పరిమితమట (భగవంతుడు పురుషుడు అవడం వల్ల నేమో మరి!)

ఈ వార్త చదివి ఎగిరి గంతేసేదు క్లర్కు కనకారావు భార్య వంటి మీద కానీ చిన్న మెత్తు బంగారం కూడా లేదు మరి!

పెళ్ళయినప్పటి నుంచి తనకి బంగారు వడ్డాణం, బంగారు గాజులు కొనలేదని భార్య సాధింపులు తనకిక వుండబోవు అని అనుకుంటూంటే ఒకటే సంతోషంగా వుందతనికి.

* * *

ప్రపంచ ప్రజలంతా కోట్లాది కళ్ళతో ఎదురు చూసిన క్షణం రానే వచ్చింది. ఎవరెవరి శక్త్యానుసారం వాళ్ళు రకరకాలైన వస్తువుల్ని తాకి దండిగా బంగారం చేసుకున్నారు.

కనకారావు నిజంగా కనకారావయిపోయేడు. ఇక తన భార్య నగలు తెమ్మని అడగదని నిశ్చింతగా, హాయిగా నిద్రపోయేడా రాత్రి.

* * *

ఓ నెల తర్వాత కనకారావు భార్య - అతనికి భోజనం వడ్డిస్తూ అంది - "ఈవాళ మా పిన్ని వాళ్ళు వచ్చారు 'ఈ బంగారం తప్ప - ఒక్క నల్ల పూసల దండయినా లేదే నీ మెళ్ళో-కనీసం చేతుల్లో జత మట్టి గాజులయినా లేనే - మీ వారేం చేస్తున్నట్టు" అన్నా రండీ! నేనెంత సిగ్గుగా ఫీలయ్యానుకున్నారు? ... ఏమండేమండీ!... ఓ జత మట్టి గాజులు కొనరూ ఎంత ఖర్చయినా సరే - ఈ పాడు బంగారం చేసుకుని అందరి ముందుకీ వెళ్ళలేక ఛస్తున్న!"

ఎంతో ఖరీదయిన మట్టి గాజుల్ని కొనడమెలాగో అర్థం కాక నోట్లో పెట్టుకున్న ముద్దని నమలకుండానే ఆలోచిస్తూ వుండిపోయేడు కనకారావు.

- చిలుకూరి దేవపుత్ర